వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 72 | సోమవారం | 11 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



8లో

## రైతు ఆత్మహత్యల్లేని రాష్ట్రంగా తెలంగాణ

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




# కేయూ కుతకుత

## అగ్గిరాజేసిన పీహెచ్‌డీ అడ్మిషన్లు

- అక్రమాలపై జేఏసీ పట్టు
- ఓవరాల్ మార్కులు రిలీజ్ చేయాలంటూ డిమాండ్
- ఇంటర్వ్యూ కమిటీలోనూ రూల్స్ పాటించలేదని ఆరోపణలు
- రేపు ఉమ్మడి జిల్లా బంద్‌కు పిలుపు
- అఖిలపక్ష రాజకీయ పార్టీల మద్దతు

గత వారం పది రోజులుగా కాకతీయ యూనివర్సిటీ అట్టుడుకుతోంది. పీహెచ్‌డీ అడ్మిషన్లు అగ్గి రాజేశాయి. విచారణకు ఆదేశించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిన యూనివర్సిటీ అధికారులు పోలీసులను ఆశ్రయించడం, వారు వెంటనే యాక్షన్‌లోకి దిగి లాఠీలకు పని చెప్పడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రంగప్రవేశం చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడంతోపాటు వారిపై కేసులు పెట్టడాన్ని విద్యార్థి జేఏసీతోపాటు రాజకీయ పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. దీనిపై ఇప్పటికే గవర్నర్ తమిళిసైని ఆశ్రయించిన విద్యార్థి జేఏసీ నాయకులు 12న ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్ కు అఖిలపక్షరాజకీయ పార్టీల నేతలు ఇప్పటికే మద్దతు తెలిపారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..




## కాళోజీ కళాక్షేత్రం పనులపై సమీక్ష

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

అధికారులకు చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ఆదేశం



8లో




8లో..

## రైతుల రుణాల మంజూరు వేగవంతం చేయాలి

కలెక్టర్ కె.శశాంక

## పంచ పుష్ప శోభిత సిద్దేశ్వరుడు

శ్రావణ మాసం నాలుగో సోమవారం సిద్దేశ్వరుడికి అయిదు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.



# కేయూ కుతకుత




**అగ్గిరాజేసిన పీహెచ్‌డీ అడ్మిషన్లు**

**అక్రమాలపై జేఏసీ పట్టు**

**ఓవరాల్ మార్కులు రిలీజ్ చేయాలంటూ డిమాండ్**

**ఇంటర్వ్యూ కమిటీలోనూ రూల్స్ పాటించలేదని ఆరోపణలు**

**రేపు ఉమ్మడి జిల్లా బంద్‌కు పిలుపు**

**అఖిలపక్ష రాజకీయ పార్టీల మద్దతు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పీహెచ్ డీ అడ్మిషన్లలో జరిగిన అవకతవకలపై కాకతీయ విశ్వవిద్యాలయం అట్టుడుకుతోంది. పరిశోధన విద్యార్థులను టాస్క్ ఫోర్సు పోలీసుల ద్వారా వేధింపులకు గురిచేయడం, అక్రమ కేసులు నమోదు చేయడంపై విద్యార్థి జేఏసీ రగిలిపోతోంది. హాస్టళ్లను మూసివేసి అమానుషంగా వ్యవహరించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమాలు తేల్చేవరకు ఉద్యమిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఓవరాల్ మార్కులు రిలీజ్ చేయకుండా కేవలం మెరిట్ లిస్ట్ ప్రకటించి చేతులు దుపులుపుకోవడాన్ని తప్పుపడుతున్నారు. ఇంటర్వ్యూ కమిటీల్లోనూ రూల్స్ బ్రేక్ చేశారని ఆరోపిస్తున్నారు. వీటన్నింటిపై సబ్ కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. కేయూ విద్యార్థుల పట్ల వీసీ తీరు, పోలీసుశాఖ వైఖరిని తెలంగాణ మేధావులు తీవ్రంగా ఖండిస్తున్నారు. విద్యాసంస్థలల్లో స్వేచ్ఛాయితంగా విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే వాతావరణం లేకుండా చేయడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

## అక్రమాలపై ఆగ్రహం..

కేయూ పరిధిలో 2017లో పీహెచ్ డీ నోటిఫికేషన్ రిలీజ్ కాగా..విద్యార్థుల ఆందోళనలతో ఆరేండ్లు వాయిదా పడింది. గతేడాది తిరిగి అడ్మిషన్లకు షెడ్యూల్ ప్రకటించారు. వర్సిటీలోని 28 సబ్జెక్టుల్లో 212 వరకు ఖాళీలు ఉండగా ఇందులో 50శాతం సీట్లు యూజీసీ సెట్, జేఆర్ ఎఫ్, గేట్, ఎంఫిల్ తదితర అర్హత కలిగిన వారికి కేటగిరి-1ద్వారా, ఎంట్రన్స్ టెస్ట్ ఇంటర్వ్యూ ఆధారంగా కేటగిరి-2 అడ్మిసన్లు భర్తీ చేయాల్సి ఉంటుంది. గతేడాది మే నెలలోనే కేటగిరి-1 అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇచ్చారు. అదే సమయంలో పార్ట్ టైం అభ్యర్థులకు సీట్లు కేటాయించేందుకు రూల్స్ బ్రేక్ చేశారనే ఆరోపణలున్నాయి. కేటరిరీ-2 కింద సీట్ల భర్తీకి గతేడాది ఈ ఏడాది మార్చి 21న నోటిఫికేషన్ ఇచ్చారు. ఇంటర్వ్యూ ప్రక్రియ అనంతరం ఆగస్టు 29న రిజల్ట్స్ ప్రకటించారు. అయితే ఓవరాల్ మార్కులు రిలీజ్ చేయాల్సిన అధికారులు కేవలం ఎంట్రెన్స్ టెస్ట్ మార్కులను మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకోవడం సర్వత్రా అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీనికి తోడు అడ్మిషన్ కమిటీలో డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, రీసెర్చ్ సూపర్ వైజర్, ఇతర వర్సిటీకి చెందిన ఒక ఎక్స్ టర్నల్ సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్ సభ్యులుగా ఉండాలి. కాని ఇక్కడ నిబంధనలు పాటించలేదనే ఆరోపణలున్నాయి. అడ్మిషన్ కమిటీలో సంబంధిత డిపార్ట్ మెంట్ సూపర్ వైజర్లకు బదులు ఇతర డిపార్ట్ మెంట్ల ప్రొఫెసర్లను నియమించడం విద్యార్థుల ఆరోపనలకు బలం చేకూర్చుతోంది. ఒక్కో ఎక్స్ టర్నల్ ఎక్స్ పర్ట్ ను నియమించాల్సి ఉండగా కొన్ని ప్రాంతాల్లో ఇద్దరిని నియమించారని, ఆయన కనుసన్నల్లోనే కొందరు విద్యార్థులను టార్గెట్ చేసి మార్కులు తగ్గించారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ లో మూడు సీట్లకు 56మంది ప్రవేశ పరీక్ష రాయగా అందులో టాప్ స్కోరర్ లకు ఓపెన్ కేటగిరీలో సీటు ఇవ్వాల్సి ఉన్నా అడ్డదారిలో మరొకరికి అడ్మిషన్ ఇచ్చారంటున్నారు. ఇవే కాకుండా మెరిట్ లస్ట్, ఇంటర్వ్యూలోనూ అవకతవకలను పాల్పడినట్లు విద్యార్థి సంఘాల నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కేటగిరి-1లో మిగిలిన సీట్లను కేటగిరి-2 విద్యార్థులతో భర్తీ చేయాల్సి ఉండగా ఈ విషయంపై వర్సిటీ అధికారులు స్పష్టత ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు.

## అన్ని సంఘాల మద్దతు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యావ్యవస్థ పూర్తిగా విధ్వంసానికి గురవుతోందని విద్యార్థి సంఘాల జేఏసీ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కేయూ పరిధిలో 2017లో పీహెచ్ డీ నోటిఫికేషన్ రిలీజ్ కాగా..విద్యార్థుల ఆందోళనలతో ఆరేండ్లు వాయిదా పడింది. ఇప్పటికైనా సజావుగా నిర్వహించడంలో వర్సిటీ ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కేయూ వేదికగా విద్యార్థి సంఘాలన్నీ ఏకమవుతున్నాయి. క్యాంపస్ లో వివిధ రీతుల్లో ఆందోళనలు చేపడుతున్నారు. వీసీ తాటికొండ రమేష్ రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి వంత పాడుతున్నారని విమర్శిస్తున్నారు.

## గవర్నర్‌కు ఫిర్యాదు..

పీహెచ్ డీ అక్రమాలపై గవర్నర్ తమిళిసైని కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన గవర్నర్ అడ్మిషన్లలో అవకతవకలపై విచారణ జరిపిస్తామంటూ హామీ ఇచ్చారు. పోలీసుల తీరు, వర్సిటీలో నియామకాలపై ప్రత్యేక కమిటీ నియమిస్తామని, తద్వారా కేయూలో జరిగిన అక్రమాలు బయటపడతాయని పేర్కొన్నారు.

## ఉమ్మడి జిల్లా బంద్..

విద్యార్థులను అమానుషంగా రౌడీ షీటర్లను బాదినట్లు చితకబాదడంపై అన్ని సంఘాలు ఒక్కటవుతున్నాయి. ఇప్పటికే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కేయూలో గాయపడిన విద్యార్థులను పరామర్శించి వారిలో భరోసా నింపారు. బీజేపీ విద్యార్థులకు అండగా నిలుస్తుందంటూ ప్రకటించారు. అదే విధంగా ఇతర బీజేపీ నాయకలు కూడా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనకు మద్దతు ప్రకటించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, డీఎస్పీ, సీపీఐలకు చెందిన పలువురు నేతలు పోలీసుల దాడిలో గాయపడిన విద్యార్థులను పరామర్శించడంతోపాటు వారి ఈ నెల 12న చేపట్టిన ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల (పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయం), వ్యాపార సంస్థలు బందులో పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# రేపు ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్

## స్టూడెంట్ జేఏసీ నేతల పిలుపు

**వరంగల్ వాయిస్, కేయూ :** 6వ రోజున కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పీహెచ్ డీ ఫలితాల్లో అవకతవకలు, అక్రమ నియామకాలు, వీసీ అర్హత వివాదం యూనివర్సిటీ భూముల కబ్జా న్యాక్ పేరిట వేల రూపాయల ఖర్చు, అకాణంగా సెలవుల ప్రకటనలతో విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ నియంత పాలన చేస్తున్న వీసీ రిజిస్ట్రార్ ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని కేయూ విద్యార్థి జేఏసీ ఇచ్చిన పిలుపుకు బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, డీఎస్పీ, సీపీఎం, సీపీఐ, ప్రజా సంఘాలు, కులసంఘాలు సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, బీజేపీ నాయకులు మాజీ మంత్రి విజయరామరావు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, చాడ శ్రీనివాస్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కుసుమ సతీష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూచన రవళి, దీక్షలో కేయూ విద్యార్థి జేఏసీ నేతలు డా మంద వీరస్వామి, వలిఉల్లా ఖాద్రి ఏఐవైఎఫ్, తిరుపతి యాదవ్ కేయూ జాక్ చైర్మన్, మేడ రంజిత్ కుమార్ టీజీవీపీ స్టేట్ సెక్రటరీ, విజయ్ కన్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నిమ్మల రాజేష్ ఏబీవీపీ కేయూ ఇంఛార్జి, రాజు నాయక్ గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, బి.నరసింహారావు పీడీఎస్ యూ, మొగిలి వెంకట్ రెడ్డి పీడీఎస్ యూ, ఎండీ పాషా కేయూ ఇంఛార్జి ఎన్ఎస్ యూఐ, వడ్డేపల్లి మధు ఎంఎస్ ఎఫ్, ఏబీవీపీ నేతలు అమర్, వంశీ, శివాజీ, హర్ష, క్రాంతి, విజయ్, మధు, కేయూ బీసీ సంఘం అధ్యక్షుడు, గాయపడ్డ విద్యార్థి నాయకులు, మాచర్ల రాంబాబు, ఆరేగంటి నాగరాజు, అంకిల్ల శంకర్, మట్టెడ శంకర్ లు ఉన్నారు.

## ఈటల రాజేందర్ సంఘీభావం..

కేయూలో దీక్ష చేస్తున్న ఉన్న విద్యార్థులకు బీజేపీ ప్రచార కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ నాడు ఉద్యమాలు చేసి తెలంగాణ తెచ్చిన పోరాటాల గడ్డ అయిన కేయూ యూనివర్సిటీకి అసమర్థులను వీసీలుగా పెట్టి ప్రైవేట్ యూనివర్సిటీలను కాపాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్యార్థుల మీద దాడి చేయించిన కేయూ వీసీ రిజిస్ట్రార్లను తప్పించి విద్యార్థుల వైపు ఉంటారో, అవినీతికి పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్న అధికారుల వైపు ఉంటారో ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు.

## విద్యార్థులకు మద్దతు తెలిపిన సీతక్క ..

నాడు విద్యార్థుల పోరాటాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. ఆనాడు కూడా విద్యార్థులు ఎన్నో ఉద్యమాలు చేసిన కేసులు పెట్టారు కానీ, విద్యార్థులను ఈరకంగా దాడి చేపించిన పరిస్థితులు చూడలేదని మండిపడ్డారు.

# బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

**నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్,హనుమకొండ :** కేయూ పీహెచ్ డీ కేటగిరీ-2లో జరిగిన అవకతవకలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై జరిగిన దాడికి నిరసనగ కేయూ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్ కు పిలుపునివ్వగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు.





# ఎన్నికల ఎత్తుగడగా ప్రభుత్వ పథకాలు

**సీపీఎం సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఎన్నికల ఎత్తుగడ గానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ఉన్నాయని సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. సోమవారం హనుమకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని, 58జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకం క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవారెడ్డి పాల్గొని మాట్లాడుతూ హనుమకొండ మండల పరిధిలో చాలామంది నిరుపేదలు దారిద్ర్యరేఖకు దిగువ ఉండి, గుడిసెలు వేసుకొని, పక్కాఇండ్ల నిర్మాణానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 58జీవో ప్రకారం లబ్ధిదారులు రెండుసార్లు దరఖాస్తు చేసుకున్న సర్వేల వరకు తప్ప పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవని గృహలక్ష్మీ పథకానికి 3లక్షలకు 30రకాల ఇబ్బందులు ఉన్నాయన్నారు. దీంతో అర్హత ఉన్నా దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. డబుల్ బెడ్రూం 9ఏండ్ల గడుస్తున్నా ఇప్పటికి ప్రారంభించడంలో జాప్యం జరుగుతోందని, అసలు ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితిలో ఉందన్నారు. కేంద్రం గత ఎన్నికల హామీలో 2022వరకు అవాజ్ యోజన పథకంతో ఇల్లు లేని పేదలు ఉండరన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సభలు, సమావేశాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మండిపడ్డారు. సీపీఎం ఎర్రజెండా పార్టీగా ప్రభుత్వాన్ని క్షేత్రస్థాయిలో ఈ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, 58జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకం క్షేత్రస్థాయిలో అమలు చేసి కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. చెరువు శిఖం భూములను కన్వర్షన్ చేసి, పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంట్ల మల్లయ్య, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, పగిడే రాణి, పోట్లపెల్లి రాజు, రాజు, సంపత్, రవీందర్, కరుణాకర్, చామంతి పాల్గొన్నారు.

## నెరవేరబోతున్న సొంతింటి కల



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం కింద నడికూడ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రానికి చెందిన మేకల రాధ, పుట్ట భారతిల గృహ నిర్మాణ భూమి పూజకు స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), నడికూడ గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సంగని వేణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గృహలక్ష్మి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మ నాగరాజుకు కార్పొరేటర్ సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** 19వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు పద్మ గంగాధర్ కుమారుడు పద్మ నాగరాజు ఉన్నత విద్యను అభ్యసించడానికి లండన్ కు వెళ్తున్న సందర్భంగా 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ వారికి శాలువా కప్పి బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుండేటి నరేంద్ర మాట్లాడుతూ చదువులో ఉన్నతంగా రాణించి జీవితంలో గొప్పగా స్థిరపడాలని, స్వదేశానికి, కన్నతల్లిదండ్రులకు, జన్మభూమికి గొప్ప పేరును తీసుకురావాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

## గణేష్ నిమజ్జనానికి తగు ఏర్పాట్లు చేయండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా భక్తులు గణేశుడికి పంచ నవరాత్రులు పూజలు నిర్వహించి చివరి రోజున ఉర్సు చెరువులో నిమజ్జనం చేయుచున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి సోమవారం గ్రీవెన్స్ లో కమిషనర్ షేక్ రిజ్వానా భాషకు వినతిపత్రం అందజేశారు. 5, 9, 10 రాత్రులలో ఉర్సు చెరువులో దాదాపు 500వరకు వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నందున ఉర్సు చెరువు నిమజ్జన ప్రాంతంలో 3క్రేన్స్, లైటింగ్, రహదారులలో ఎగుడుదిగుడులు లేకుండా రోడ్లను సమాంతరం చేయాలని, మంచినీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేయాలని వినతి పత్రంలో విన్నవించారు. కమిషనర్ స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఏర్పాట్లకు తగు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

## శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డివిజన్ లో ఎవరైనా మరణిస్తే వారికి దహన సంస్కారాల కోసం వచ్చు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శ్మశాన వాటికకు సమీపంలో నూతనంగా హ్యాండ్ బోర్ ఏర్పాటు చేస్తున్నామని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. సోమవారం మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన నిధులతో నూతన బోరింగ్ కు కార్పొరేటర్ మరుపల్ల రవి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సహకారంతో డివిజన్ లో ఉన్న శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ గౌడ్, కార్యదర్శి వనం కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడు మరుపల్ల గౌతమ్, బీసీ సెల్ అధ్యక్షులు దూడ కొమురెల్లి, వంగరి సతీష్, మునుకుంట్ల సాంబ శివుడు ఉన్నారు.

## చంద్రబాబు నాయుడి అరెస్ట్ సరికాదు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు సంబంధం లేని కేసులో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపించడం జరిగిందని, దీంతో హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో అరెస్ట్ కు నిరసనగా దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి చిలువేరు రవీందర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 41వసంతాలు రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా ముందుచూపుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. హైటెక్ ముఖ్యమంత్రిగా మంచి పేరున్న నాయకుడు టెక్నాలజీకి మారుపేరైన చంద్రబాబు నాయుడుని ఏవో దొంగ కేసులు పెట్టి జైలుకు పంపించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మచ్చలేని మా నాయకుడిపై మచ్చ వేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. కానీ మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత మీ పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో ఒకసారి ఆలోచించుకోవాలని హెచ్చరించారు.

# కొనసాగుతున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె

**12వ రోజుకు చేరిన నిరసన కార్యక్రమాలు**

**ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి**

**రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామా రాజేష్ ఖన్నా**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, రాష్ట్ర సాధనలో అత్యంత కీలకపాత్ర పోషించిన ఎన్ హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు హెచ్చరించారు. తమపై సవితి తల్లి ప్రేమ సరికాదని అన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో చెప్పినట్టు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ రామా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి దశాబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగిని కూడా పర్మినెంట్ చేయలేదని అన్నారు. సుమారుగా 15,000 మంది ఉద్యోగులు గత 23సంవత్సరాల నుంచి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద, బడుగు, బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎన్ హెచ్ఎం జిల్లా నాయకులు పద్మ, వంగ రాజేష్, స్పందన, జ్యోత్స్న, రమాదేవి, జ్యోతి, అనూష, సుమ, వరుణ, మంజుల, సుష్మ, అస్మిత, స్వాతి, శ్రీను, రాజు, శోభారాణి, నూకల అంజి, శ్రీధర్, కళ్యాణి, రమాదేవి, ప్రవీణ్, అభిషేక్, మాధవ్ రావు, ఒశపాక సందీప్ కుమార్, టీ.సతీష్, కుమార్ పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు మామిళ్లపల్లి నాగేష్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న అన్నారు. స్వర్ణకార సంఘ భవన నిర్మాణానికి మూడు గుంటల భూమి, రూ.20లక్షలు కేటాయించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగేష్, వెంకన్నలు మాట్లాడుతూ బంగారంతో తయారు చేసిన వస్తువులను వినియోగదారులకు అందించి ప్రజల నమ్మకాన్ని స్వర్ణకారులు కాపాడుకుంటున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధితో వ్యాపార రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. స్వర్ణకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మంత్రి దయాకర్ రావు భరోసానిచ్చారన్నారు. బీసీలు వెనకబడినవారు కాదని, వెనక్కి నెట్టివేయబడినవారని వాపోయారు. సీఎం కేసీఆర్ ఈ పదేండ్ల కాలంలో వారి వెనుకబాటుతనాన్ని పోగొడుతున్నారని పేర్కొన్నారు. ఎకరం ధర రూ.100 కోట్లు పలికే ప్రాంతాల్లో బీసీ కులాలకు ఆత్మగౌరవ స్థలాలను ఇచ్చారని ప్రశంసించారు. తమిళనాడు తరహాలో ఇక్కడ స్వర్ణకార సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. స్వర్ణకారుల ఆత్మహత్యలు నివారించాలని, కార్పొరేట్ నగల షాపుల వల్ల ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనందించాలని పేర్కొన్నారు. పుస్తెలు, మట్టెలు, ప్రధాన ఉంగరాలు, లక్ష్మీదేవి ప్రతిమలు స్వర్ణకారులే చేసే విధంగా ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని కోరారు. వయస్సు మళ్లిన స్వర్ణకారులకు పింఛన్ అందించాలన్నారు. కమ్యూనిటీ భవనానికి స్థలం నిధులు మంజూరు చేయించడంలో సహకరించిన సంఘ గౌరవ సలహాదారు రామసహాయం కిషోర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పోలోజు భిక్షపతి, నాయకులు తంగేళ్లపల్లి విష్ణు, పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శామ్, ఇటికేల రాధాకృష్ణ, గజ్జేల ఉపేంద్ర చారి, పూసల భాస్కర చారి, ఇటికేల వేణు, దాసరోజు రమేష్, మోత్కూరి రాజేందర్, చిట్టిమల్ల కృష్ణయ్య, పెండోట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లో సోమవారం 63వ డివిజన్ లోని పలు సమస్యలను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి నగర మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా షేక్ కు వివరించారు. 63వ డివిజన్లోని నీటి సరఫరా, డివిజన్ లోని సీసీ రోడ్లు, సైట్ లైన్ విషయంలో కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

### ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. మరిపెడ పట్టణ కేంద్రంలో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. సమ్మె ప్రారంభం సందర్భంలో అటుగా వెళు న్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ అంగన్వాడీ ఉద్యోగుల దగ్గరికి వచ్చి సమ్మెకు మద్దతు, సంఘీ భావం తెలిపారు. అలాగే మీ ఉద్యోగ భద్రత గురించి ముఖ్యమంత్రితో చర్చించడం జరుగుతుందని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణలు సమ్మె ఉద్దేశాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 10నాటికి అంగన్వాడీల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సెప్టెంబర్ 11నుంచి సీఐటీయూ, అనుబంధ సంఘాల జేఏసీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వానికి పలు దఫాలుగా సమ్మె నోటీసులు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, సీఐటీయూ జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, కొండ ఉప్పలయ్య, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇచ్చిన మాటకు కట్టుబడాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఎస్సీ వర్గీకరణను విస్మరించడం అంటే సామాజిక న్యాయాన్ని సమాధి చేయడమేనని ఎంఎస్పీ-ఎమ్మార్పీఎస్ నేతలు అన్నారు. బీజేపి ఇచ్చిన మాటకు కట్టుబడాలని, ఈపార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు కోరారు. 30ఏళ్లుగా మాదిగల పోరాటానికి మద్దతు ఇచ్చి, మేనిఫెస్టోలో పెట్టుకొని, లేఖలు ఇచ్చి, తీర్మానాలు చేసి, అనేక వేదికల మీద మాట్లాడి మేం అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, పదేళ్లు గడుస్తున్న పార్లమెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టకుండా నాన్చివేత ధోరణిని అవలంబించిందని, బీజేపికి ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం, నిజాయితి ఉంటే ఈపార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్దత కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎంఎస్పీ జిల్లా మహిళ అధ్యక్షరాలు ఎండీ రజియా డిమాండ్ చేశారు. ఈనెల 18 నుంచి 22 వరకు కొనసాగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం దీక్షా సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ పొలేపాక ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన మహాదీక్షను చేపట్టారు. ఈ దీక్షలు 22 వరకు కొనసాగుతాయని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు దీక్షలు నిరసనలు ఆందోళనలతో ఉద్యమాలను కొనసాగిస్తామని, ఈపోరాటాలు ఉధృతం కాక ముందే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెలి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు పెద్దమాములు అంజిబాబు మాదిగ, కొమిరే రమేష్ మాదిగ, రావుల సమ్మయ్య, బొడ సుమిత్ర, అలువాల యాకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం పెట్రోల్ పంపు ఎదురుగా జాతీయ రహదారిపై ఆనుకొని ఉన్న ఇంటిలో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు మండలంలోని కొత్తపెల్లికి చెందిన నారాయణ సింగ్ (48) అనే వ్యక్తి బయ్యారం పెట్రోల్ పంపు ఎదురుగా బిల్డింగులో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం నారాయణ సింగ్ తన ఇంట్లో నిద్రించాడు. తన వద్ద కొంత బంగారం, నగదు ఇంటిలో ఉన్నట్లు సమాచారం. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి కట్టెలతో, కత్తితో దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సంఘటన స్థలాన్ని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ రంజిత్ రావు, ఎస్సై ఎం అభినవ్ సందర్శించారు. శరీరంపై కత్తిపోట్లు ఉన్న నేపథ్యంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రంగంలోకి దించారు. పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు. నారాయణ సింగ్ కు కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. దీంతో కొత్తపల్లిలో ఉంటున్న ఆయన అన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు సంఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు.

## మహా సమ్మేళనానికి తరలిన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, మడికొండ :** భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం 46వ డివిజన్ మడికొండ నుంచి వర్ధన్నపేటలో నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల మహా సమ్మేళనానికి మడికొండ భారతీయ జనతా పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మడికొండ చౌరస్తాలో వాహనశ్రేణికి సీనియర్ నాయకులు కందుకూరి బాలరాజు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్ రావు, గడ్డం మహేందర్, 46వ డివిజన్ అధ్యక్షులు ముత్తోజు సురేష్, బైరపాక వెంకటేష్, ఎలగొండ శివ, గడ్డం కిరణ్, కోలిపాక భాస్కర్, కనకం రాజ్ కుమార్, గడ్డం శ్యామ్, అజయ్, పండుగ రాజ్ కుమార్, చెన్నమల్ల భాస్కర్, దార శ్రీను, టైలర్ శ్రీను, మునిగాల చంటి, సుబ్రమణ్యం, రాజలింగ, నెలికంటి కుమార్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు దారులందరికీ రూ.5లక్షలు మంజూరు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి




**వరంగల్ వాయిస్, పరకాల :** గృహలక్ష్మి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి ఎటువంటి అభివృద్ధి పనులు చేసిందో ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను కౌకొండ గ్రామంలో యువకులు దళిత బంధు, గృహలక్ష్మి రాలేదని నిలదీశారని, అలాంటి నిలదీతలు పరకాల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జరుగుతాయని హెచ్చరించారు. 119నియోజకవర్గాల్లో మొదటిగా ఓడిపోయేది పరకాల నియోజకవర్గం అని అన్నారు. గృహలక్ష్మికి రూ.12,500 కోట్లు బడ్జెట్ కేటాయించి తొమ్మిది సంవత్సరాలైనా ఇప్పటివరకు ఎంతమందికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టించారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద రెండు లక్షల 50వేలు ఇస్తుందని వాటిలో తెలంగాణ ప్రభుత్వం 50000 కలిపి మూడు లక్షలు ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వకపోవడం విడ్డూరమని అన్నారు. దళిత బంధు రూ.1,30,000 కోట్ల దళిత బంధుకు బడ్జెట్ కేటాయించి ఇప్పటివరకు 1100మందికి మాత్రమే ఇచ్చి, దపాలుగా ఇస్తామంటే 50సంవత్సరాలు కేసీఆర్ పాలనలో ప్రజలు ఉండాలని కేసీఆర్ కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కేసీఆర్ కు రోజులు దగ్గరపడ్డాయని రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావడంతోనే జర్నలిస్టులకు 240 గజాల ఇంటి స్థలం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, పట్టణ సోషల్ మీడియా కో కన్వీనర్ మొలుగూరి సాయి తరుణ్, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, కానుగుల గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**వరంగల్ వాయిస్,భూపాలపల్లి :** భూపాలపల్లి ఆర్యవైశ్య మహాసభ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు భూపాలపల్లి శాసన సభ సభ్యుడు గండ్ర వెంకట రమణా రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. వారితో పాటు భూపాలపల్లి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానాలు .. పశువుల పాకలు




**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేసింది. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో లాంటి ఆటలకు సంబంధించిన కోర్టులు ఏర్పాటు చేసి వీటిలో నీడనిస్తూ ఆహ్లాదభరితంగా ఉండే మొక్కలు నాటారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు రూ.5లక్షల నిధులతో వీటిని అభివృద్ధి చేశారు. ఇది జరిగి ఏడాది కావస్తున్నా నేటికి ఇందులో ఆటలు ఆడేవారు కనబడటం లేదు. ఆటలు ఆడాల్సిన యువత సాయంకాలం మందు తాగేందుకు వీటిని అడ్డాగా మార్చుకుంటున్నారు. ఇందులో సమకూర్చిన ఆటవస్తువులు నీటికి తడిచి తుప్పు పట్టాయి. డోర్నకల్ మండలంలోని వెన్నారం గ్రామంలో ఉన్న క్రీడామైదానం పశువులకు నిలయంగా మారింది. గ్రామ పోలిమేరలో గడ్డిని సేవించిన అనంతరం ఇక్కడికి వచ్చి పశువులు సేదతీరుతున్నాయి.

## పేదవాడి సొంతింటి కల నెరవేర్చబోతున్న ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి సహకారంతో ఒకటో వార్డులో లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, జామా మజీద్ ఇమామ్ అజీజుద్దీన్ మున్సిపల్ అధికారి ఎండి షమీం పాల్గొన్నారు. వారి వెంట వార్డు అధ్యక్షులు శరత్ బాబు వార్డు పెద్దలు బండి కొమురయ్య, దుబాసి లింగమూర్తి, దుబాసి తిరుపతి, పాస్టర్ డేవిడ్ పాల్, బొచ్చు భాస్కర్, బొచ్చు శేఖర్, రామన్న గౌడ్, ఒంటేరు సాగర్, బొచ్చు రమేష్, మర్పట్ల మహేష్ తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రిని ప్రారంభించిన జంగా రాఘవరెడ్డి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలో భావన ఆసుపత్రిని సోమవారం ముఖ్య అతిథిగా వరంగల్ డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారితో ప్రేమగా వ్యవహరిస్తూ, వారిని ఇబ్బంది పెట్టకుండా ముందు వైద్యం అందించిన తర్వాతే, ఫీజు గురించి మాట్లాడాలని, తద్వారా అందరికీ నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, కట్ట రఘుపాల్ రెడ్డి, సత్యవరం మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**వరంగల్ వాయిస్, మడికొండ :** కాజీపేట పట్టణం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకోబోతుండగా, ఆదివారం రాత్రి 100 డయల్ కు సమాచారం రావడంతో నైట్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జయరాజు, కానిస్టేబుల్ వీరన్నలు ఘటనా స్థలానికి చేరుకొని ఆ వ్యక్తి ని కాపాడి మెరుగైన వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

# నూతన కార్యాలయ ఏర్పాటుతో పనులు సులభతరం

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లాలో నూతన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం కార్యాలయాలు ఏర్పాటు ద్వారా ఇంజినీరింగ్ పనులు సులభతరంగా పూర్తవుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాల్ పల్లి జిల్లాకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన డివిజన్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు భూమి కేటాయింపులు చేశామని, భూపాలపల్లి జిల్లాలో ఇటీవలే రిజిస్ట్రేషన్ కార్యాలయం, లేబర్ కార్యాలయం ప్రారంభించుకున్నామని అన్నారు. భూపాల్ పల్లి జిల్లాలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ములుగు కేంద్రంలో ఉండటం వల్ల ఇప్పటివరకు కొంత ఇబ్బంది ఎదురయ్యేదని, స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయాన్ని, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని భూపాలపల్లి జిల్లాకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి సంవత్సరం భూపాలపల్లి జిల్లాలో దాదాపు రూ.30 నుంచి 40 కోట్ల వరకు పంచాయతీరాజ్ విభాగంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరుగుతుందని, భూపాలపల్లి జిల్లాలో డివిజన్ సబ్ డివిజన్ కార్యాలయాల ఏర్పాటు వల్ల ఇంజినీరింగ్ పనులు ఇకపై సులభతరంగా పూర్తవుతాయని, పనులపై మరింత పరిరక్షణ పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమని, ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేశామని త్వరలో సమకృత కలెక్టరేట్ ప్రారంభించిన తర్వాత ఇతర మరో చోటకు తరలిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఇకపై ములుగు వెళ్లాల్సిన అవసరం లేదని, భూపాలపల్లి జిల్లాలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ఏర్పడినందున ఇకపై పనులు మరింత సమర్థవంతంగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని , అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలని, పనుల క్వాలిటీ విషయంలో రాజీ పడవద్దని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పంచాయతీరాజ్ దిలీప్, డీఈలు సాయిలు, శేషగిరి, వెంకటేశ్వర్లు, అత్మారం, సంబంధిత అధికారులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం...**


ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టం అమలు చేయాలని యూటీఎఫ్ వరంగల్ రూరల్ మాజీ జిల్లా అధ్యక్షుడు బందు నారాయణ, సీఐటీయూ జిల్లా నాయకులు జమ్ముల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంధు మహేందర్ లు డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ, ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడీ తొర్రూరు ప్రాజెక్ట్ సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బంధు నారాయణ, జమ్ముల శ్రీనివాస్, బందు మహేందర్ లు మాట్లాడుతూ దేశంలో ఐసీడీఎస్ లు ప్రారంభించి 48సంవత్సరాలు అవుతుందని, రానున్న రెండు సంవత్సరాల కాలంలో అర్థ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్న తరుణంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం రూ.26వేల జీతం అందజేయాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులంతా సంఘటితంగా సమ్మెను జయప్రదం చేసుకోవాలని అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు తలొగ్గకుండా భయపడకుండా సమ్మెను కొనసాగించాలని, పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవాలని అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండీ నజీర్, సుమన్ నాయక్, జితేందర్ రెడ్డి, సురేష్, ఏఐటీయూసీ నాయకులు మంగళపల్లి మల్లయ్య, ధర్మారపు ఎల్లయ్య, భిక్షపతి, అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు సుకన్య, లలిత, మంజుల, సాంబలక్ష్మి, పద్మారాణి, ప్రమీల, మనోధర, సైదాబీ, సురేఖ, రామనసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం



**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఈసారి ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని టీపీసీసీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోల్లపల్లి కృష్ణ అన్నారు. రఘునాథపల్లి మండలం మేకల గట్టు గ్రామంలో కృష్ణ నాయకత్వంలో జోడయాత్ర నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిన్నారు. యువకుడిగా రఘునాథపల్లి మండలానికి చెందిన తనకు ఒకసారి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భిక్షపతి నాయక్, గోపాల్ ఉడుత, ఎంపీటీసీ నారాయణ, అంజయ్య ప్రకాష్, గ్రామ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తిరుపతిలో ముల్కనూర్ చిన్నారి నాట్య ప్రదర్శన



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యం శ్రీకృష్ణదేవరాయ కళాదర్భా 33వ జాతీయస్థాయి సంగీత, సాహిత్య నృత్య కళోత్సవాలు మయూరి నాట్య కళాక్షేత్రం కుండే అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు సంధ్యారాణి రాజుల కుమార్తె రామరపు ధనశ్రీ నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ధనశ్రీ ప్రతిభకు సన్మానిస్తూ, అవార్డు రావడం జరిగింది. తన ప్రతిభతో రవీంద్ర భారతి, త్యాగరాయగానసభ, వివిధ కార్యక్రమాల్లో అవార్డులు అందుకోవడం జరిగిందని కుండే అరుణ రాజ్ కుమార్ ప్రశంసిస్తూ తెలిపారు.

# పేదలకు సీఎం సహాయ నిధి గొప్ప వరం

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్,హనుమకొండ :** నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా చితికలబడిన విషయం తెలుసుకొని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి సోమవారం లబ్ధిదారులకు కల్పలత సూపర్ బజార్ లో చెక్కులను అందజేశారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెక్కుల పంపిణీ అనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఆరోగ్యం పట్ల, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారని అన్నారు. బీసీ బంధు, మైనారిటీ బంధు, దళిత బంధు, గృహలక్ష్మి ఇలా అనేక అభివృద్ధి పథకాలతో ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయలను సీఎం సహాయనిధి నుంచి అందివ్వడం జరిగిందని ఇకపై కూడా ఇంకా ఎక్కువ మొత్తంలో అందిస్తామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సోమవారం 14మంది లబ్ధిదారులకు పదహారు లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని చీఫ్ విప్ తెలిపారు. పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం

### భూమి పూజలో పాల్గొన్న నెహ్రూ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆభ్యర్థి గెలుపునకు దీవించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాలోత్ నెహ్రూ నాయక్ కోరారు. సీరోలు మండల కేంద్రంలో ముదిరాజు కులస్తులు ఆరాధ్య దైవంగా పూజించే పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ.50వేలు విరాళంగా ప్రకటించారు. భగవంతుడి, ప్రజల ఆశీస్సులతో డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేసేందుకు ముందుకు వస్తున్నాని, అందరి ఆశీస్సులతో గెలుపోందుతానన్నారు. మహబూబాబాద్ జిల్లా ఆదివాసీ వైస్ చైర్మన్ లాలు నాయక్, సీరోల్ మండల నాయకుడు భద్రు, డోర్నకల్ మండల అధ్యక్షుడు జగదీష్, యువజన నాయకుడు రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు జైల్ సింగ్, సాదు, ఇలుగు రవి, జిన్న వీరన్న, నాగన్న, శ్రీను, మహేష్, నియోజవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పెస్టిసైడ్స్, సీడ్స్ షాప్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండలంలోని బెగ్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకుడు చల్లా ఓదెలు, కారు సమ్మయ్య నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి పెస్టిసైడ్స్,సీడ్స్ షాప్ ను మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు సరసమైన ధరలకు అందించడానికి నూతనంగా వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి అన్నారు. వ్యాపారంలో పోటీ అవసరమని, వ్యవసాయానికి, రైతులకు సేవా కేంద్రాలుగా పెస్టిసైడ్స్, సీడ్స్ షాప్ లు ఉపయోగపడతాయని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఒకనాడు మండల కేంద్రానికే పరిమితమైన షాప్ లతో నేడు గ్రామాల్లోని షాప్ లు వ్యాపారంలో పోటీ పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు సుంకె మధుతో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని 65మంది స్వర్ణ కారులు, బీఆర్ఎస్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హనుమకొండలో జరిగిన ఒక కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో వారికి సముచిత గౌరవం కలిగిస్తామన్నారు. వారి శ్రేయోభిలాషిగా, ఆ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో తొర్రూరు మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎం.నాగేష్, టి.వెంకన్న, పి.భిక్షపతిలతో పాటు సభ్యులు చిట్టిమల్ల కిష్టయ్య, పానుగంటి శ్రీనివాస్, ఇటికాల శ్యాంసుందర్, ఇటికాల రాధాకృష్ణ, దాసరోజు రమేష్, దుర్సోజు ఆచారి, దురుసోజు నాగేశ్వరరావు, ప్రసాల భాస్కరాచారి, మోత్కూరి రాజేంద్ర చారి, దాస రోజు జగదీశ్వర చారి, ఇటికాల వేణు, మారోజు శుభాష్, భువనాల నవనీత్, పెద్దోజు సంతోష్, శ్రీపాద వంశీకృష్ణ, గజ్జెల ఉపేంద్ర చారి, మరుసోజు భీష్మ చారి, మోత్కూరి యాకాంబ్రా చారి, మునిగంటి అశోక్, పుంసాల శివశంకర్, మారోజు సోమయ్య చారి, మరుసోజు నాగేంద్ర చారి, వంగల సోమేశ్వర చారి, దొమ్మటి శ్రీనివాస్, పెండోట కిషోర్, మోత్కూరి ఆంజనేయులు, శ్రీపాద బ్రహ్మాచారి, దుమ్మటి ఉపేందర్, చౌహాన్ స్వప్నిల్, శ్రీపాదయాకాంత చారి, అనోజు శ్రీధర్, గజ్జెల శోభన్, తంగెళ్లపల్లి శోభన్, తంగెళ్లపల్లి విష్ణు, పానుగంటి శ్రీధర్, అనసూయ కిరణ్, పెద్దోజు సోమేశ్వర చారి, రాగ నవీన్, మారోజు అనిల్, మారోజు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. తాము పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఫార్మసిస్ట్‌ల సమస్యలు పరిష్కరించండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రభుత్వ ఫార్మ సిస్ట్ ల అసోసియేషన్ కేంద్ర కమిటీ కార్యవర్గ సమావేశం ప్రభుత్వ ఫీవర్ ఆసుపత్రి, హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ అధ్యక్షతన జరిగింది. గత అడ్ హాక్ కమిటీ కాల పరిమితి ముగిసినందున నూతన రాష్ట్ర కార్య వర్గాన్ని ఎన్ను కున్నారు. నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా బత్తిని సుదర్శన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కందకట్ల శరత్ బాబు, అసోసియేట్ అధ్యక్షుడు జె.అశోక్, జనరల్ సెక్రటరీ గా జె.సురేష్ కళ్యాణ్, కోశాధికారి గా యాదయ్య, చీఫ్ అడ్వైజర్ గా అబ్దుల్లా ఖాన్, గౌరవ అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి, అడ్వైజర్ గా మూతార్, ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీధర్‌రెడ్డితో పాటు 33మందిని కమిటీసభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్ట్ ల పాత్ర చాలా కీలక మైందని, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల్లో ఫార్మసిస్ట్ లకు అత్యధిక వేతనాలు, మంచి గుర్తింపు నిస్తున్నారని, కరోనా సమయంలో వ్యాక్సిన్ తయారుచేసి కోట్లాది మంది ప్రాణాలు కాపాడిన ఘనత ఫార్మసిస్టులదే అని, కానీ మన తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసిస్టులకు ఎటువంటి గుర్తింపు లేదని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గుర్తించి ఫార్మసిస్టులకు డాక్టర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, ఫార్మసిస్టు లను ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మార్చాలని, ప్రతి ఫార్మసిస్టుకు అతని సర్వీసులో కనీసం నాలుగు రకాల ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రతి జిల్లా ఫార్మసీ స్టోర్స్‌లో ఫార్మసీ సూపర్ వైజర్ పోస్ట్, ప్రతి జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లో ఒక ఫార్మసిస్ట్ గ్రేడ్ వన్ పోస్టు, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు ఫార్మసిస్టులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జగన్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనకు చరమగీతం తప్పదని ఆనందం పరాకాష్టకు చేరుతుందని టీటీడీపీ రాష్ట్ర సంస్కృతిక విభాగం రథసారథి, మండల అధ్యక్షుడు ఎస్ కే రాజు అన్నారు. సోమవారం హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిలో గల రఘునాథపల్లి కేంద్రంలో టీడీపీ ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని వారు అన్నారు. రాజకీయ కుట్ర గవర్నర్ కు తెలియకుండా ఎఫ్ఐఆర్ లో పేరు లేనప్పటికీ అరెస్టు చేయడం దారుణం అని అన్నారు. ఓటమి భయంతో సైకో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టుకు పాల్పడ్డాడని వారు మండిపడ్డారు. వెంటనే చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేష్, ఎండీ జాంగీర్, నర్సింగం, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శుభానంద దేవి అమ్మవారి ఆలయ ధ్వజ స్తంభ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రావాలని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ను, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజను, భుపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హార్షిని రాకేష్ నుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందించి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ధర్మకర్తలు అడుప సమ్మయ్య, ప్రశాంత్ రెడ్డి, కామిడి రామ్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# ఎప్పట్నుంచో నాకు ఆ కోరిక



తెలుగమ్మాయి శోభితా ధూళిపాళ

తెలుగమ్మాయి శోభితా ధూళిపాళ ఇటు దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ చక్కని అవకాశాలు అందుకుంటూ కథానాయికగా రాణిస్తోంది. అంతే కాదు వెబ్, టీవీ సిరీస్‌లతోనూ మెప్పిస్తోంది. ఈ ఏడాది 'పొన్నియన్ సెల్వన్-2'తో అలరించిన ఆమె ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమాతోపాటు అమెరికన్ చిత్రంతో బిజీగా ఉంది. అలాగే 'మేడ్ ఇన్ హెవెన్' సిరీస్‌తో అలరిస్తోంది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది. నాకొచ్చిన అవకాశాల్లోంచి మంచి పాత్రల్ని ఎంచుకుంటున్నా. వందశాతం మనసు పెట్టి పని చేస్తున్నా. 'ఎప్పుడూ తెరపై కనిపించాలి. నాకు చేతి నిండా పని ఉండాలి.. అనే ఉద్దేశంతో ఏ పాత్ర పడితే అది చేయను. నాకున్న అభిరుచుల మేరకు, ఇష్టాలను దృష్టిలో పెట్టుకుని వచ్చిన అవకాశాల్లోంచి మంచి పాత్రలు ఎంచుకుంటానని చెప్పుకొచ్చారు. కమర్షియల్‌గా సక్సెస్ అయిన జోయా అక్తర్ 'మేడ్ ఇన్ హెవెన్-2'లో ప్రధాన పాత్ర నాకివ్వడం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. అలాగే మణిరత్నం సర్ 'పొన్నియిన్ సెల్వన్'లో మంచి ప్రాధాన్యం ఉన్న వాణతి పాత్రనిచ్చారు. నాలో ఉన్న ప్రతిభ గుర్తించే ఈ అవకాశం నా చెంతకు వచ్చిందనుకుంటున్నాను. 'మేడ్ ఇన్ హెవెన్ 2'లోని తార పాత్ర నా జీవితానికి దగ్గరగా ఉంటుంది. అందుకే మంచి పాత్రలు ఎంచుకుంటున్నా. 'డాన్ 3' చిత్రంలో కథానాయికగా ఎంపికయ్యావా?' అని చాలామంది అడుగుతున్నారు. 'డాన్' ఒక క్లాసిక్ సినిమా. దానికి కొనసాగింపుగా వస్తున్న 'డాన్ 3'లో భాగంగా కావాలని ఎవరికి మాత్రం ఉండదు? అది ఊహించుకుంటేనే చాలా ఉద్వేగంగా ఉంది. 'డాన్ 2'లో రోమా పాత్రలో ప్రియాంకా అద్భుతంగా నటించారు. మూడో భాగంలో ఆడిషన్ ఇచ్చే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను. యాక్షన్, డ్యాన్స్, కామెడీ ఉన్న సినిమాలో నటించాలనేది ఎప్పట్నుంచో నా కోరిక. వచ్చిన పాత్రను ఎంపిక చేసుకోవడం తప్ప అవకాశాలు మన చేతుల్లో ఉండవు. ఆ అవకాశం లేకపోవడంతో ఒప్పుకున్న సినిమాల్నే వందశాతం మనసు పెట్టి చేస్తున్నాను.

# నిషాదగా.. సంయుక్త మీనన్





ఇండస్ట్రీలో నిలదొక్కుకో వాలంటే టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలని పలువురు చెబుతుంటారు. అదృష్టం లేకపోతే అవకాశాలు సైతం గుమ్మం దగ్గరికి వచ్చి వెనక్కి వెళ్లిపోతాయట. అలా అదృష్టాన్ని అరచేతిలో పట్టుకొచ్చుకున్న బ్యూటీ సంయుక్త మీనన్. గతేడాది రిలీజైన భీమ్లానాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత పట్టిందల్లా బంగరమే అన్నట్లు ఆమె తెలుగులో చేసిన నాలుగు సినిమాలు బంపర్ హిట్లే. దాంతో ఈ అమ్మడుని టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అంటూ వర్ణిస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో డెవిల్ ఒకటి. కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు నవీన్ మేడారం దర్శకుడు. తాజాగా ఈ సినిమా నుంచి సంయుక్త మీనన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. చేతిలో కొబ్బరి కాయ, పూలమాలతో ఉన్న బుట్టను పట్టుకుని దేవుడికి పూజా చేయడానికి వెళ్తున్నట్లు ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో సంయుక్తం తెలుగు తనం ఉట్టి పడేలా.. చాలా అందంగా కనిపిస్తుంది. చుట్టు గోపురాలు, గంట, తెల్లటి పావురాలు.. ఇలా పోస్టర్ మంచి పాజిటీవ్ వైబ్‌ను క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాలో సంయుక్త నిషాదగా కనిపించనుంది. పీరియాడిక్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ బ్రిటీషర్‌లకు సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఇప్పటికే రిలీజైన టీజర్ జనాల్లో మంచి క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్‌రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో చాలా బాగున్నాడు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పెదకాపు

## మూవీ ట్రైలర్ విడుదల

కుటుంబ కథా నేపథ్యంలో సినిమాలు తీయడంలో శ్రీకాంత్ అడ్డాల దిట్ట. మహేష్, వెంకటేశ్‌లను పెట్టి 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే క్లాస్సీ మల్టీస్టారర్ తీసి మాస్ ఆడియెన్స్‌తో చప్పట్లు కొట్టించుకున్న ఘనత శ్రీకాంత్ అడ్డాలకే చెందింది. అలాంటి దర్శకుడు రెండేళ్ల కిందట వెంకటేష్‌తో నారప్ప వంటి సినిమా తీసి మాస్ స్జబెక్ట్‌ను కూడా డీల్ చేయడంలోనూ దిట్ట అని నిరూపించుకున్నాడు. ప్రస్తుతం ఈ దర్శకుడు ప్రముఖ నిర్మాత మిర్యాల రవిందర్ రెడ్డిని హీరోగా పెట్టి పెదకాపు అనే ఓ అవుట్ అండ్ అవుట్ రా, రస్టిక్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్ పోస్టర్ నుంచి మొన్న రిలీజైన గ్లింప్స్ వరకు ప్రతీది అంతకంతకూ అంచనాలు పెంచుతూనే వచ్చాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. కులాల ఆదిపత్యాలు, రాజకీయాలు, వర్గ పోరాటాల చుట్టూ ఈ కథ జరగనున్నట్లు ట్రైలర్‌తో క్లియర్ కట్‌గా తెలిసిపోయింది. అగ్ర కులాల రాజకీయంతో బడుగు, దళిత వర్గాల జనాలు నిత్యం అణచివేతకు గురయ్యే ఓ గ్రామంలో.. ఆ రాజకీయ నాయుకలపై తిరగబడతాడు ఓ యువకుడు. ఆ తర్వాత ఏం జరగింది. ఊర్లో అల్లర్లు, గొడవలు ఏ స్థాయికి వెళ్లాయి అన్న కాన్సెప్ట్‌తో సినిమా తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. చివరకి ఆ యువకుడి పోరాటం ఎంత వరకు సాగిందన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.





# తెలంగాణ పోరాట సర్వ హక్కులు సీపీఐకే

**వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో చాడా**

**హిందూ, ముస్లింల పేరుతో బీజేపీ రాద్ధాంతం.**

**రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచిన కేసీఆర్**

**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సీపీఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ మేమే అని ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సోమవారం జనగామలోని నల్లా నర్సింహులు విగ్రహం వద్ద ప్రారంభం అయ్యాయి. తెలంగాణ టైగర్, పోరాట యోధుడు నల్లా నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అధ్యక్షత వహించగా చాడా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర మహాసభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంత పోరాటం జరగలేదని, ఇంక పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాట ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ తాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బీజేపీ దొంగ మాటలు మాట్లాడుతుండన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని ప్రశ్నించారు. అసలు బీజేపీ ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. ఈ నెల 17న హెూం మంత్రి అమిత్ షా ఒకవైపు సోనియా గాంధీ మరో వైపు సభలు జరపడం సిగ్గుచేటన్నారు. వారికి ఏం హక్కుందని సభలు జరుపుతున్నారని చాడా వెంకట్ రెడ్డి ప్రశ్నించారు.

## కుర్చి కోసమే కేసీఆర్ పాకులాట

**తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుర్చి కోసమే పాకులాడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. త్యాగాల పునాదుల మీద తెలంగాణ ఏర్పడిందని, అందులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో వీరోచితమైందన్నారు. విగ్రహాలు ట్యాంక్ బండ్ మీద పెడితే ఏమైందని ప్రశ్నించారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రోశయ్యను విమర్శించిన కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు నిర్వయించడం లేదని, అధికారంలో ఉన్నామనే నిర్వహించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయనకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జనగామలో ప్రారంభించగా ఇక్కడ నుంచి దేవరుప్పుల మండలం కామారెడ్డికి చేరుకొని అక్కడ బందగి స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ధర్మారం గ్రామంలో రానునాయక్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుంచి పాలకుర్తి గ్రామానికి చేరుకొని చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, కార్యదర్శివర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు కావటి యాదగిరి, పాతూరి ప్రశాంత్, చింతకింది అరుణ, కేమిడి మల్లయ్య, రామకూర యాకుబ్, చల్లోజు మల్లేశం, గుండి స్వామి, సఖి తదితరులు పాల్గొన్నారు.

## చాడా సమక్షంలో పలువురి చేరిక

చాడా వెంకటరెడ్డి సమక్షంలో పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో పలువురు సీపీఐలో చేరారు. జోగు వర్మరాములు, నత్తమ్మ, పసునూరి పెద్దరాములు, గడ్డము, దండంపల్లి అజయ్ పాటు సుమారు 50మంది వివిధ పార్టీల నుంచి చేరారు. వారికి చాడా వెంకటరెడ్డి సిపిఐ జెండా మెడలో వేసి స్వాగతం పలికారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పకడ్బందీ చర్యలు

**భూపాలపల్లి ఎస్పీ పుల్లా కరుణాకర్**

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మరి కొన్ని నెలల్లో రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ మార్గనిర్దేశనం చేశారు. ఎలక్షన్ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలు, చెక్ పోస్ట్ వద్ద ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే సరిహద్దు పోలీసులతో పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు



సాగేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ కరుణాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులపై సమీక్ష

**త్వరితగతిన పనులు పూర్తి చేయాలి**

**అధికారులకు చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ఆదేశం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాళోజీ కళాక్షేత్రం పనులను వెంటనే పూర్తి చేయాలని కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ తో కలిసి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, మున్సిపల్ అధికారులతో సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాలోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రం కలియ తిరుగుతూ పనులను పరిశీలించారు. కాళోజి కళాక్షేత్రంలో అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయి అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి వారికి తగిన సలహాలు సూచనలు చేశారు. వీలైనంత త్వరగా పనులన్నీ పూర్తి అయితే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యల్లేని రాష్ట్రంగా తెలంగాణ

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**వరంగల్ వాయిస్, పరకాల :** ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ పరిధిలోని వసంతాపూర్, స్తంభంపల్లి గ్రామాల్లో రూ.3.50 కోట్లతో గ్రామాల్లో పూర్తయిన సీసీ రోడ్లు, సైడు కాల్వలు, బీటీ రోడ్లు ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన 590మంది రైతులకు గాను రూ.79లక్షల 80 వేల విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో నిత్యం రైతు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్టు జాతీయ స్థాయిలో నాయకులు అవహేళన చేసేవారని, ఇప్పుడు తెలంగాణలో ఏ అద్భుతం జరిగింది? రైతుల ఆత్మహత్యలను ఎలా అరికట్టారని ఆశ్చర్యపోతూ.. కితాబునిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆసియాలోనే అతి పెద్ద బాహుబలి ప్రాజెక్టు అయిన కాళేశ్వరం నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగు జలాలు అందించినట్టు చెప్పారు. మంచి చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ మళ్లీ గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇవ్వాళ దేశానికి తెలంగాణ రాష్ట్రం దిస్సూచిగా నిలిచింది. కాంగ్రెస్ 60ఏండ్లు పాలించినప్పుడు ఇలా ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలి

**ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**వరంగల్ వాయిస్, కాటారం :** పరిమితికి మించి అధిక లోడుతో ఇసుక లారీలు తిరగటం వల్ల రోడ్లు తీవ్రంగా ధ్వంసం అయ్యాయని అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ నీటితో నిండిన గుంతల వలన వాహనదారులు ప్రమాదానికి గురై అవకాశం ఉందని ఆర్ అండ్ బీ, ఈఎంసీ అధికారులతో శ్రీధర్ బాబు మాట్లాడి రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయించి, ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని కోరారు. అధిక లోడుతో వెళ్తున్న లారీలను అదుపు చేసి రోడ్లు ధ్వంసం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వే బిల్ లేకుండా ఇష్టానుసారంగా ఇసుక మాఫియా చేస్తూ రోడ్లమీద హద్దులు దాటి అతివేగంగా వెళ్లడం వలన వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని తెలిపారు. శ్రీధర్ బాబు వెంట మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య, అయిత లక్ష్మణ్, ముద్దం బాపు యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణాల మంజూరు వేగవంతం చేయాలి : కలెక్టర్ కె.శశాంక

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఐడీఓసీ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన డీసీసీ, డీఎల్ ఆర్ సీ సమావేశంలో రైతులకు రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. రుణమాఫీ జరిగిన ఖాతాదారులకు నూతన రుణం మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మరియు బ్యాంకులు అధికారులు సమన్వయంతో పనిచేసి పంట రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డీఎం సత్యనారాయణ మూర్తి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ బాలరాజు, పీడీ డీఆర్డీఏ సన్యాసయ్య, డీటీడీఓ ఎర్రయ్య, డీహెచ్ఎస్ఓ సూర్యనారాయణ, డీవీహెచ్ఓ సుధాకర్, పరిశ్రమల శాఖ జీఎం ఆర్బీఐ ఏజీఎం, నాబార్డ్ ఏజీఎం పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com